# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 21, ఏప్రిల్ 2023 | 8 పేజీలు




## పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలను పెంచాలి

... జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



2 లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 36

సహర్

ఉ॥ 04 : 29



వివరాలు 2 లో..

- గోండ్ గూడ నుండి అమరవీరుల స్థూపం వరకు డోలు, తుడం, కలికోమ్ వాయిస్తూ ర్యాలీ
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలతో స్థూపం వద్ద పైజలు
- ఇంద్రవెల్లి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వైఎస్ షర్మిల
- కేసిఆర్ సర్కార్ గిరిజనుల భూములను లాక్కొని చంటి బిడ్డ తల్లులను జైలులో పెట్టింది
- గిరిజనుల సభలో కేసిఆర్‌పై మండిపడ్డ షర్మిల
- హక్కులు కాపాడుకోవడం కోసం పోరాటం కొనసాగిస్తామన్న గిరిజన నేతలు

# ఇంద్రవెల్లి అమరవీరులకు జోహార్లు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజనుల స్వేచ్ఛ కోసం, భూమి విముక్తి కోసం పోరాడి అమరులైన గిరిజన అమర వీరులకు గురువారం ఆదివాసీ గిరిజనులు ఘనంగా నివాళులర్పించారు. కొన్ని ఏళ్లుగా కొనసాగిన పోలీసుల ఆంక్షలు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిగా ఎత్తివేయడంతో గిరిజనులు అమరులను స్మరించుకుంటూ స్వేచ్ఛాయుత వాతావరణంలో నివాళులు అర్పించారు.అంతేకాకుండా అమరవీరుల స్మారక స్థూపానికి పూర్తిస్థాయిలో ఎరుపు రంగు వేసి స్థూపాన్ని పూలతో అలంకరించారు.



# మానసిక ఒత్తిడి లేకుండా చదివిన.. వారే విజేతలు

2 లో..



- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : విద్యార్థినిలు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో ప్రతీరోజు కనీసం 16 గంటలపాటు ఎగ్జామ్స్‌కోసం చదివిన వారే విజేతలు అవుతారని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు.





8లో...

# సమీకృత కలెక్టరేట్, డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే పూర్తిచేయాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ సముదాయాన్ని, రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి గురువారం రోజు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని, ఐమాస్ లైట్స్, టవర్స్, డివైడర్స్, ట్రాన్స్‌పోర్ట్స్, తదితర వాటిని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. నూతన కలెక్టరేట్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. కలెక్టరేట్ చుట్టూ మొక్కలు నాటాలని, వెహికిల్ పార్కింగ్ తదితర పనులను పరిశీ లించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# పాత నేరస్థులపై నిరంతరంగా నిఘాను ఉంచాలి



2 లో..

- సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచే విధంగా ప్రజలను ప్రోత్సహించాలి
- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

# పాత నేరస్థులపై నిరంతరంగా నిఘాను ఉంచాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి సందర్శించి తనిఖీ నిర్వహించారు. మొదటగా ఆదిలాబాద్ పట్టణ డీఎస్పీ వి ఉమేందర్, ఒకటవ పట్టణ సీఐ కె సత్యనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి జిల్లా ఎస్పీని సాదరంగా ఆహ్వానించారు. ఎస్సై అశోక్ ద్వారా ఏర్పాటు చేయబడిన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి పోలీసు స్టేషన్ కార్యాలయంను, లాకప్, స్టేషన్ రైటర్, రిసెప్షన్ సెంటర్, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది వాహనాలను, స్టేషన్ ఆవరణలో ఉన్న వివిధ కేసులకు సంబంధించిన వాహనాలను, సిబ్బంది



వేచి ఉండు ప్రదేశాన్ని, పోలీసు స్టేషన్ నిర్వహణలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న కేసుల ప్రస్తుత స్థితిగతులను, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకొని తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి రిసెప్షన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల వ్యవహ రించాల్సిన తీరును, ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంపొందించే విధంగా తీసుకోవాల్సిన పద్దతులను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తులపై నిరంతరం నిఘాను కొనసాగించాలని తెలిపారు. పెండింగ్ కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ న్యాయ స్థానంలో దాఖలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ వి ఉమేందర్, ఒకటవ పట్టణ సీఐ కె సత్య నారాయణ, ఎస్సైలు ఎ హరిబాబు, కె. అశోక్, కరీం, ఏ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి అమరవీరులకు ఘనంగా నివాళులు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** తమ సాంప్రదాయ పద్ధతిలో ఆదివాసీ గిరిజనులు మొదటగా ఇంద్రాయిని దేవతకు పూజలు నిర్వహించిన అనంతరం ఇంద్రవెల్లి గోండ్ గూడ నుండి అమరవీరుల స్థూపం వరకు డోలు, తుడుం, కలికొమ్ వాయిస్తూ ఆదివాసి గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. తమ ఆచార వ్యవహారాల ప్రకారం ఆదివాసీ అమరవీరులకు ఘనమైన నివాళులర్పించారు. అమర వీరు స్థూపం వద్ద నివాళులర్పించేందుకు పోలీసు అధికారులు అవకాశం కల్పించడం పట్ల ఆదివాసి గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. పోలీసుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన గిరిజన అమరవీరుల 42వ



సంస్మరణ దినోత్సవం ప్రశాంతంగా జరిగింది. ఇంతకాలం ఆదివాసీ అమరులకు మౌనంగా నివాళులర్పించిన అడవి తల్లి బిడ్డలు గత రెండేళ్లుగా ఎన్నడు లేని విధంగా అమరవీరుల స్థూపానికి పూర్తిస్థాయిలో పూజలు చేసి మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు.

**-భూములను లాక్కొని చంటి బిడ్డ తల్లులను జైలులో పెట్టారు...**

జిల్లాలో పర్యటించిన గిరిజన గూడాలలో కుర్చీ వేసుకుని కూర్చుండి పోయాడు భూముల సమస్యల పరిష్కారం చేస్తా అన్న ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనుల భూములను లాక్కొన్నాడని, అడ్డుగా వచ్చిన చంటి బిడ్డ తల్లు పై కేసులు పెట్టి జైలులో పెట్టారని వైఎస్ఆర్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభకు హాజరైన ఆమె గిరిజనులతో కలిసి అమర వారులకు నివాళలు అర్పించి అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 1981 ఏప్రిల్ 20 నాటి పరిస్థితులు తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారు స్ఫూర్తితో గిరిజనులు ఐక్యత చాటుకోవాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 3.30లక్షల ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. నేడు ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజన బంధు పేరుతో ఓట్ల కోసం మరోక్క నాటకం ఆడుతున్నాడని విమర్శించారు. ప్రజలు తమ పార్టీని ఆశీర్వదిస్తే అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే గిరిజనుల భూములకు పట్టలిచ్చి హక్కులు కల్పిస్తామన్నారు. అంతేకాకుండా ఆదివాసులకు విద్య వైద్యం ఉద్యోగం కల్పిస్తామని ఆమె తెలిపారు. పలువురు గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ గిరిజను హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. ఆదివాసి అమరవీరులకు నివాళులు అర్పించిన వారిలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావ్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావు, తుడం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్రా పొచయ్య, ఆదిలాబాద్ బిజెపి అధ్యక్షుడు పాయల శంకర్, ఆదిలాబాద్ కాంగ్రెస్ నాయకురాలు గండ్రత్ సుజాత, తుడం దెబ్బ జిల్లా కార్యదర్శి పుర్క బాపురావు, మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందుర్ పుష్పరాణి, వివిధ జిల్లా మండల సంఘ నాయకులు పాల్గొన్నారు.

**---ఆనాడు జరిగిందేమిటి....**

దండకారణ్యంగా ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1975 నుంచి 80వరకు పటేల్, పట్వారి వ్యవస్థ మితిమీరిన సమయంలో విసిగిపోయిన గిరిజనం భూమి భుక్తి విముక్తి నినాదంతో 1981 ఏప్రిల్ 20న గిరిజన రైతుకూలీ సంఘం



ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో సభ నిర్వహించాలని నిర్ణ యించింది. తొలుత సభకు అనుమతించిన ప్రభుత్వం అప్పటి పోలీసు యంత్రాంగం చివరి నిమిషంలో రద్దు చేయడంతో విషయం తెలియనపి ఆదివాసీలు అప్పటికే ఉట్నూర్, నార్నూర్, జైనూర్, ఇంద్రవెల్లి, ఆసిఫాబాదన, కేరిమెరి తలమడుగు, తాంసి ప్రాంతాల్లోని గిరిజనులు ఇంద్రవెల్లి బాట పట్టారు. కాలినడకన ఎడ్లబండ్లపై ఎవరికి తోచిన దారిలో వారు తరలి రావడంతో ఇంద్రవెల్లి గిరిజనసంద్రంగా మారింది. ఆరోజు సోమవారం ఇంద్రవెల్లిలో సంత కూడా ఉండడంతో జనం తాకిడి మరింత పెరిగింది. ఈ సందర్భంలో పోలీసులతో గిరిజనులు వాగ్వాదానికి దిగడంతో ఘర్షణ తీవ్రమైంది. పోలీసులు ఒక మహిళపై దురుసుగా ప్రవర్తించడంతో ఆ మహిళ పదునైన ఆయుధంతో పోలీసు పై దాడి చేయడంతో ఆందోళన చెందిన పోలీసు అధికారులు కాల్పులకు ఆదేశాలు ఇవ్వడంతో, పోలీసులు కాల్పులు ప్రారంభించడంతో ఆ ప్రాంతంలోని గిరిజనులు తూటాలకు బలవుతూ ఆహాకారాలు చేస్తూ పరుగులు తీశారు. ఏకబిగిన పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇంద్రవెల్లి ప్రాంతమంతా ఆదివాసాల రక్తంతో తడిసి ముద్దయింది. ఇది మరో జలియన్ వాలాబాగ్ లా



ప్రాచుర్యం పొందింది. ఆ కాల్పుల్లో 13మంది గిరిజనులు మృత్యువాతపడ్డారు గాయాలతో బయటపడ్డ కొందరు తర్వాత కాలంలో మరణించారు. మరికొందరు ఇప్పటికి బ్రతికిన్నప్పటికి ఏప్రిల్ 20 వచ్చింది అంతే చాలు ఆనటి సంఘటనలు గుర్తు చేసుకొని భయంతో వణికి పోతున్నారు.

**--80అడుగుల అమరవీరుల స్థూనం...**

పోలీసు కాల్పుల్లో ఆదివాసిలు మరణించిన ప్రదేశంలో ప్రజా సంఘాలు హీరాపూర్ గ్రామంలో 80అడుగుల భరీ స్థూపం నిర్మించాయి. 1986 మార్చిలో గుర్తు తెలియని వ్యక్తులు డైనమెట్లతో పేల్చారు గిరిజనులు



ఆందోళన చేయండతో, వారిలో నిరాశ నిస్పృహలను తొలగించాడానికి 1987లో రెంఓసారి ప్రభుత్వ నిధులతో స్థూపం నిర్మించారు. కానీ స్థూపం వద్దకు గిరిజనులను నివాళుల ర్పించాడానికి గత ప్రభుత్వాలు అనుమతించలేదు.



## పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తూ
# ఉపాధి అవకాశాలను పెంచాలి

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**మొదటిపేజి తరువాయి :** జిల్లాలో సౌత్యాయిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా పరిశ్రమలను స్థాపించి ఉపాధి అవకాశాలను పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటి సభ్యులతో వివిధ శాఖల ద్వారా జారీ చేయబడే అనుమతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపన కొరకు టీఎస్ ఐపాస్ ద్వారా వివిధ శాఖలు అందజేయు అనుమతులను నిర్దేశిత సమయంలోగా జారీ చేయాలని తెలిపారు. టీ-ప్రైడ్ పథకం ద్వారా 2 యూనిట్లకు పెట్టుబడి రాయితీ 7 లక్షల 32 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ జిల్లాలో పరిశ్రమల స్థాపనతో అభివృద్ధి చెందేలా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రఘు, విద్యుత్‌శాఖ ఎస్ఈ వాసుదేవ్, జిల్లా రవాణా అధికారి లక్ష్మి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ, ఎల్‌డీఎం హనుమంతరావు, సంబంధితశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిలేకుండా చదివిన వారే
# విజేతలు అవుతారు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :




**మొదటిపేజి తరువాయి** మొట్టమొదటి సారిగా జిల్లాలోని సోఫీనగర్ కేజీబీవీపీ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిలకు గురువారం రోజు స్టడీ మెటీరియల్‌ను జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 10వ తేదిన ఎంసెట్ శిక్షణ కార్యక్రమాన్ని కేజీబీవీలో ప్రారంభించడం జరిగిందని, ఎంపిసి, బైపీసీ నుంచి దాదాపు 109 మంది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినిలు ఈ శిక్షణ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా ఇక్కడే శిక్షణ తీసుకోవడం, ఇక్కడే ఉచిత భోజన వసతితోపాటు, విషయనిపుణులచే శిక్షణ ఇప్పించడం, శిక్షణ అనంతరం విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్‌నఉ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీంధర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడుతూ తాను సివిల్ సర్వీసెస్‌కు ఎగ్జామ్స్‌కి ఎలా చదివానో ఆ వివరాలను తన స్వయం అనుభవాలను, ప్రిపేర్ అయ్యే విధానాలను వివరించారు. విద్యార్థినిలు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుడా, ప్రశాంతంగా, ఏకాగ్రతతో ప్రతీరోజు కనీసం 16 గంటల పాటు ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ అవ్వాలన్నారు. ప్రతీరోజు చదివిన అంశాలపై పరీక్ష ద్వారా మదింపు చేసుకోవాలని, అలాగే వారాంతపు పరీక్షలు కూడా రాయాలని సూచించారు. విద్యార్థినిలకు చదువుతున్న విషయాలలో వచ్చిన సమస్యలు, సందేహాలను ఎప్పటికప్పుడు విషయ నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేజీబీవీల సమన్వయకర్త శ్రీదేవి, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, ప్రత్యేక అధికారులు లత, సూజత, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ఎస్సైపై ఎస్పీకి ఫిర్యాదు

జగిత్యాల,ప్రభాతవార్త :

రాయికల్ ఎస్సై కిరణ్‌పై గురువారం రంజిత్ కుమార్ అనే వ్యక్తి జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు.రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్‌కు చెందిన సూతారి రంజిత్ కుమార్ తన భార్యతో ఉన్న గొడవలో కాంప్రమైజ్ కావడానికి అత్తగారింటికి వెళ్లానని ఫిర్యాదు పేర్కొన్నారు.అన్కడ చిన్నపాటిగా గొడవ జరగడంతో స్థానికులు డయల్ 100 ఫోన్ చేశారని అక్కడికి వచ్చిన పోలీసులు స్టేషన్‌కు రావాలని చెప్పారని పేర్కొన్నారు.స్టేషన్‌కు పోగా అక్కడే ఉన్న డిఎస్పీ సమక్షంలోనే కాంప్రమైజ్ కోసం వచ్చామని గొడవ ఏమిలేదని పోలీసులకు రంజిత్ కుటుంబీకులు తెలిపారు.అక్కడే ఉన్న డిఎస్పీ సమక్షంలోనే డయల్ 100 కేసును 2021 సంవత్సరంలో క్లోజ్ చేశారాన్నరు.ఎవరో ఒకరి సిఫార్సుతో తిరిగి 2022లో 8 మందిపై 6 సెక్షన్ల క్రింద చేయని తప్పుకు ఎస్ఐ కిరణ్ కేసు నమోదు చేశాడని ఫిర్యాది రంజిత్‌కుమార్ పేర్కొన్నారు.గురువారం ఎస్పీని కలవగా డిఎస్పీతో విచారణ ఆదేశాలు జారీ చేసినట్లు సుతారి రంజిత్‌కుమార్ పేర్కొన్నారు.

# దివ్యాంగులకు సక్ష్యం సేవలు అభినందనీయం

**- సక్ష్యం ఆధ్వర్యంలో**
**దివ్యాంగులకు కృత్రిక కాలు పంపిణీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





దివ్యాంగులకు సేవ చేయడమే సక్ష్యం( సమదృష్టి క్షమత వికాస్ ఏవమ్ అనుసంధాన్ మండల్) లక్ష్యమని సక్ష్యం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు అన్నారు. గురువారం రోజు జిల్లా కేంద్రంలోని సక్ష్యం కార్యాలయంలో ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన, అంగ వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు కృత్రిమ కాలు(జైపూర్ ఫుట్) పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్నట్లుగా దివ్యాంగులకు సేవచేయడం దివ్యమైన సేవగా సక్ష్యం సేవలందిస్తుందన్నారు. దివ్యాంగులకు సక్షం చేవలు చేయడం అభినందనీయమన్నారు. ఇటీవల దివ్యాంగులకు కొలతలు తీసుకుని, సుమారు 21 మంది దివ్యాంగులకు కృత్రిమ కాలు అమర్చి అందిస్తున్నామని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రాంత ప్రముఖ్ వాసు జి మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరూకూడా దిగులుచెందకుండా నాటి అష్ట వక్రుడి నుంచి హెలెన్ కెలర్, స్టీఫెన్ హాకింగ్, లూయిస్ బ్రేయిలీ, అరుణి సింహ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ముందకు వెళ్లాలని పేర్కొన్నారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా దివ్యాంగులకు సేవచేయడానికి డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కిరణ్ కూడా భాగస్వామ్యం చేయడం తాము అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మరో అతిథి దిగంబర్ మాట్లాడుతూ దివ్యాంగుల్లో అంతర్గతంగా దాగివున్న శక్తిని వెలికితీసి సమాజానికి పునరంకితం చేసే బాధ్యతను సక్ష్యం చేపడుతున్నందుకు అబినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, పంచగుడి మహేష్, జిల్లా సంఘచాలక్ నూకల విజయ్‌కుమార్, వాసు జి, డాక్టర్ కిరణ్, మురళీగుప్త, కత్రోజి అశోక్, కృత్రిమ అవయవరూపకర్త శ్యామ్, శ్రీవాణి, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ముగిసిన అగ్నిమాపకశాఖ వారోత్సవాలు

నిర్మల్, ప్రభాతవార్త :




గత వారం రోజుల నుంచి నిర్మల్ జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాలలో అగ్నిమాపక వారోత్సవాలు జరుపుకుని వారికి అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగానే మొదటి రోజైన ఏప్రిల్ 14న జెండా ఆవిష్కరణతో ప్రారంభమై ఈ వారోత్సవాలు ఏప్రిల్ 15న నిర్మల్ బస్టాండ్ శివాజీచౌక్‌లో ప్రదర్శనతోపాటు అవగాహన కల్పించడం జరిగింది. ఏప్రిల్ 16న జికె పద్మిని, రవి, తిరుమల, హాస్పిటల్‌లో అపాయం రాకుండా ముందు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలని సిబ్బంది వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే ఈనెల 17న వివిధ కాలనీల్లోని కూడళ్లలో తమ ఇండ్లలోని సిలిండర్‌లను పేల్చకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఏప్రిల్ 18న జిన్నింగ్ ఫ్యాక్టరీలో మయూరి హోటల్, ఇండియన్ ఎల్‌పిజీ గ్యాస్ గోదాంలలో కూడా సిలిండర్లు పేలినప్పుడు ఎటువంటి ఉపాయముతో వాటిని అరికట్టవచ్చో తెలియజేశారు. అలాగే ఏప్రిల్ 19, 20న అగ్నిమాపక సిబ్బంది పలు కూడళ్ల వద్ద ముందు జాగ్రత్తల పైన అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేసినందుకు అగ్నిమాపక శాఖ అధికారి ఎస్‌ఎఫ్‌ఓ జైత్రం సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లీడింగ్ ఫైర్‌మాన్ అశోక్ కుమార్, డిఓపి హుస్సేన్, ఫైర్‌మాన్ అజయ్‌కుమార్, అరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# రక్తదానంలో తన కుమారుడు ఉండడం స్ఫూర్తినిచ్చింది

**- రక్తదానం ప్రాణదానంతో సమానం**
**- 56వ సారి రక్తదానం చేసిన డాక్టర్ వేణుగోపాల కృష్ణ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

రక్తదానం ప్రాణదానంతో సమానమని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ వేణుగోపాలకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రోజు రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీకి ఎ నెగెటివ్ రక్తం అవసరముండగా చాలా అరుదుగా ఉండే ఈ గ్రూపు రక్తం కావాల్సి ఉండగా ఎవరూ అందుబాటులో లేకపోవడంతో చాలా సంక్లిష్టమైన పరిస్థితుల్లో డాక్టర్ వేణుగోపాలకృష్ణ వెంటనే స్పందించి బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది ద్వారా వెళ్లి రక్తనిధి కేంద్రంలో 56వ సారి రక్తదానం చేయడం జరిగింది.



రక్తదానం వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ధైర్యంగా ముందుకు వచ్చి యువత రక్తదానాలు చేయాలని డాక్టర్ వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. కుమారుడు వివేక్ కృష్ణ కూడా రక్తదానంలో కూడా ఉండడం స్ఫూర్తినిచ్చిందని అన్నారు. రక్తనిధి డాక్టర్ మాధవితో పాటు సిబ్బంది రాకేష్, రమణ, రాము, విజయతో పాటు సెక్యూరిటి సిబ్బంది సందీప్, పవన్, సుధాకర్, ప్రవీణ్, సిద్దు, వివేక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తాం

ఖానాపూర్, ప్రభాతవార్త :

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జాతీయ 7వ మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో విజయవంతంగా జరిగాయని నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ అన్నారు. ఈ మహాసభలలో జాతీయ అధ్యక్షురాలు అపర్ణ, ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నిక పట్ల ఐఎఫ్‌టియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్, ఉపాధ్యక్షులు భుక్య విలాస్, జిల్లా కోశాధికారి దుర్గం లింగన్నలతో పాటు జిల్లా కమిటి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్‌యు నుంచి అనేక పోరాటాలు నిర్వహించి, నిర్బంధాలు ఎదుర్కొని, ఎన్నో కేసులలో జైలు జీవితాలు గడిపి, అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ స్థాయిలో ప్రధాన బాధ్యతలు అందుకున్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్మికవర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై 4 లేబర్‌కోడ్‌లపై, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం, అమ్మివేయడం, కాంట్రాక్టకరించడం, బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు దోరణులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, తదితర స్కీం వర్కర్లను కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని, రెగ్యులర్‌చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, తదితర వాటిపై డిమాండ్ చేశారు.

# బెజ్జూర్‌లో ఇఫ్తార్ విందు

బెజ్జూర్, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలో జామియా మసీదులో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ మాస ఉపవాసాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీఓ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు డోకె వెంకన్న, పుల్లూరి సతీష్, జావీ పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

# మాజీ ఎమ్మెల్యే గడ్డెన్న సేవలు మరువలేనివి

భైంసారూరల్, ప్రభాతవార్త :



దివంగత మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి గడ్డెన్న సేవలు మరువలేమని, ఆయన చేసిన సేవలు నేటికి మా కళ్లముందే ఉన్నవని పార్టీ నాయకులు, అభిమానులు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆయన ముధోల్ నియోజకవర్గంకు చేసిన సేవలను ఎన్నటికి మరువలేనివని ముధోల్ నియోజకవర్గ ప్రజలు కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే గడ్డెన్న 19వ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే విటల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, గ్రామ సర్పంచ్ కలిసి ముందుకు మహనీయుల అంబేద్కర్, శివాజీ, గాంధీజీ, ఇంధిరాగాంధీ, అన్నబావుసాటే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే గడ్డెన్న విగ్రహానికి తనయుడు, స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చేతుల మీదుగా పూజలు నిర్వహించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక సర్పంచ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్‌లో గురువారం రోజు ట్రాన్స్ జెండర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని టౌన్ సీఐ మల్లేష్ ప్రారంభించారు. ట్రాన్స్ జెండర్ల సంఘం అధ్యక్షురాలు సిరి ఆధ్వర్యంలో వేసవితాపాన్ని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు సీఐ తెలిపారు. వేసవికాలంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని, ట్రాన్స్ జెండర్లు అయినప్పటికీ ఈ సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్‌లో గురువారం రోజు ఖానాపూర్ భారాసా యువ నాయకులు నియోజకవర్గ స్థానిక నాయకులు బాధావత్ పూర్ణ చందర్ నాయక్ నిర్మాణంలో ఉన్న నూతన ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులు శాలువతో సన్మానం చేశారు. రానున్న రోజుల్లో ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు, గ్రామస్థులు , పూర్ణ యువ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని డీఆర్‌సీ భవనంలో ఆయా పోటీల పరీక్షల కోసం శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు గురువారం షీటీం సేవలపై అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. షీటీం పనితీరు, మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు, బాల్య వివాహాలు,




సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలు, విద్యార్థులు అత్యవసర సమయాల్లో 100కు డయల్ లేదా షీటీం నెం. 8712670565 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్లు సునిత, రమా, కోచింగ్ సెంటర్ శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో నారాచంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టిన రోజుల వేడుకలను ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు గుళ్లపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకొని పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడని, హైదరాబాద్ హైటెక్‌సిటి సైబరాబాద్ నిర్మాణానికి పునాది వేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్‌కుమార్, ఎల్ మధుకర్, దేవేందర్, యలమంచిలి శ్రీనివాస్, చల్లూరి శంకర్, మక్బుల్ హుస్సేన్, ప్రసాద్, గులాబ్‌రావు, సమ్మిగౌడ్, సత్యనారాయణ, సంజీవ్, తహెర్ అహ్మద్, అంజన్న పాల్గొన్నారు.

## అధికారులు తప్పుడు లెక్కలు చూపుస్తున్నారు

**- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న**

బోథ్, ప్రభాతవార్త:

గత మార్చి నెలలో 18,19 తేదీలల్లో కురిసిన అకాల వర్షాలు వడగాండ్ల వానతో దెబ్బతిన్న పంటల లెక్కలను వ్యవసాయ అధికారులు తక్కువ చేసి చూపించినట్లు రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలిపారు. బోథ్, నేరడిగొండ మండలంలోని కొన్ని గ్రామాలల్లో దాదాపు 5వేల నుంచి ఆరువేల ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసి ప్రస్తుతం 1004వేల ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ వారు అంచనా వేసి చూపినట్లు ఆయన దుయ్యబట్టారు. ఖమ్మం, వరంగల్ సభలో సీఎం పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి పది వేల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడంతో రైతులకి ఆర్థిక భరోసా కల్పిస్తే మన వ్యవసాయ శాఖ అధికారులు అతి తక్కువగా పంట నష్టం చూపెట్టం అంతర్యామేమిటో అర్థం కావడం లేదన్నారు. బోథ్ మండలంలోని 23 గ్రామాలల్లో సర్వే చేపట్టగా 502 మంది రైతు పొలాలోలన సర్వే చేస్తే 791 ఎకరాలలో పంట నష్టం జరిగిందని, నేరడిగొండ మండలంలోని 11 గ్రామాలల్లోని 231 మంది రైతుల పంటలను పరిశీలించగా 213 ఎకరాలకు పంట నష్టం వాటిల్లిందని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందన్నారు. మొత్తానికి 34 గ్రామాలలోని సర్వే చేస్తే 733 మంది రైతులకు పరిహారం వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ వారు మానవతాహృదయంతో సర్వే చేపట్టినట్లయితే ఇంకొందరికి నష్టపరిహారం అవకాశం ఉండేదన్నారు.

## పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ఉట్నూర్, ప్రభాతవార్త:

2023-2024 సంవత్సరానికి హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గిరిజన సంక్షేమ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని అర్హులైన గిరిజన బాలికలకు బాలికలకు 3, బాలురకు మూడు సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రవేశం పొందే బాలబాలికలు 2017 జనవరి 1వ తేదీ నుంచి 2017 డిసెంబర్ 31వ తేదీల మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. ఈనెల 21 నుంచి 29వ తేదీలోగా అభ్యర్థులు తమ దరఖాస్తులను గిరిజన సంక్షేమ ఉపసంచాలకుల కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. మే 3న డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు.

## వడ్డెర నాయకులను అరెస్ట్‌చేయడం అమానుషం

నిర్మల్, ప్రభాతవార్త :

వడ్డెర నాయకుల అరెస్ట్‌కు వ్యతిరేకంగా ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రెండు రోజుల క్రితం నిర్మల్ జిల్లా దేవాదాయశాఖ మంత్రి స్వగ్రామమైన ఎల్లపెల్లి గ్రామంలో వడ్డెర నవీన్ అనే యువకుడి హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించి ఉరివేసిన విషయంపై వడ్డెర కుల సంఘం నాయకులను అరెస్ట్ చేసినందుకు సంఘం నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు డా.గంగాధర్, గురువయ్యా, రాములు, రాష్ట్ర సంఘం నాయకులు నాగేష్‌తోపాటు టీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ సుంకెట పోశెట్టి, జిల్లా కన్వీనర్ సమేత దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఏఎస్పై

నేరడిగొండ, ప్రభాతవార్త:



పట్టణంలోని సామాజిక కార్యకర్త, స్థానిక వార్డు సభ్యుడు సాబ్లే సంతోష్ సింగ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏఎస్పై మారుతి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో నేరడిగొండ మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయవన్నారు. ప్రయాణికులు, బాటసారులను దృష్టిలో ఉంచుకొని వారి దాహార్తిని తీర్చేందుకు గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్‌సింగ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. మనుషులకే కాకుండా తన దుకాణం వద్ద పక్షులకు కూడా నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల రద్దీగా తిరిగే ప్రదేశాల్లో దాతలు, నాయకులు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయక్ జాదవ్‌రాజ్, వ్యాపారస్తులు నాందేవ్, సాయికిరణ్, సంతోష్ గౌడ్, బాక్రె శంకర్, ధన్ను, ధరంసింగ్, శ్రీను భావ్‌సింగ్ పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## అగ్నిప్రమాదాలపై అవగాహన వారోత్సవాలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని అగ్నిమాపక వారోత్సవాల అవగాహనను అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాలలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను, సామాగ్రిని కాపాడుతూ నష్టం జరుగకుండా చూస్తారని, ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల శంకర్, రాజారెడ్డి, సంజీవ్, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టేకు సైజులు పట్టివేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కుంటాల గ్రామంలో సిరిచెల్మ ఎఫ్ఆర్ఓ మహమ్మద్ వహబ్ రైడ్ చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన టేకు సైజులను పట్టుకున్నారు. టేకు సైజులు నిల్వ ఉంచిన పి.శ్రీనివాస్, పి. సత్యనారాయణ, జి. అశోక్ ముగ్గురిని నేరడిగొండ మండల తహసీల్దార్ పవన్ చంద్రకి అప్పగించడం జరిగింది. ఈసందర్భంగా ఎఫ్ఆర్ఓ మహమ్మద్ వహబ్ అడవులను రక్షించడం మన అందరి బాధ్యత అని, అక్రమంగా అడవులను నరికితే చట్ట రీత్య చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కుంటాల సెక్షన్ ఆఫీసర్ వసంత్; ఎఫ్‌బీఓ సచిన్, గ్రామసర్పంచ్ అశోక్ పాల్గొన్నారు.

## స్పార్కల్స్ సమ్మర్ క్యాంపు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

బోథ్, ప్రభాతవార్త:



గురుకుల విద్యసంస్థల్లో స్పార్కల్స్ ప్రోగ్రాం సమ్మర్ క్యాంపు వాల్ పోస్టర్‌లను గురువారం అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషాతో గురుకుల డీసీఓ శ్రీనివాస్ బోథ్ గురుకుల ప్రిన్సిపాల్ సువర్ణలత కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో 5 విషయాల పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నాయకత్వం లక్షణాలు, డిజైన్ తికింగ్, వ్యాపార నైపుణ్యాలు, రాజకీయాల్లో పరిజ్ఞానం, విశ్వంలో నక్షత్రంతో పరిజ్ఞానం ఈవిషయాలపై శిక్షణ ఇవ్వడానికి ఆదిత్య సంజయ్ గ్రూప్ బృందం హైదరాబాద్ నుంచి వచ్చి శిక్షణ నైపుణ్యాలు 15 రోజులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో పర్యటించిన జడ్పీ చైర్‌పర్సన్

కెరమెరి,ప్రభాతవార్త :



మండలంలోని తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కోట పరందోలి, ముకదంగూడ గ్రామాల్లో గురువారం కుమ్రం భీం జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి పర్యటించారు. ముకదంగూడలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీచైర్‌పర్సన్ మాట్లాడారు. అంతకు ముందు గ్రామస్థులు జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మికి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను విన్నవించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పీహెచ్‌సిని ఏర్పాటు చేయాలని, రెవెన్యూ మరియు అటవీ పరిధిలో ఉన్న భూములకు పట్టాలు ఇప్పించాలని, పరందొలి నుండి ముకదం గూడ వరకు బీటిరోడ్డు మంజూరు చేయాలని, గ్రామంలో ఆశా కార్యకర్తని నియమించాలని, కొన్ని రోజుల నుండి గ్రామంలో కరెంటు సౌకర్యం లేదని విన్నవించారు. స్పందించిన కోవలక్ష్మి గ్రామంలో బీటి రోడ్డు మంజూరు చేపిస్తామని, రెవెన్యూ మరియు అటవీ పరిధిలో ఉన్న భూములకు పట్టాలు ఇప్పించేందుకు జేసి మరియు ఫారెస్టు డీఎఫ్‌ఓతో మాట్లాడతానని అన్నారు. గ్రామానికి కరెంటు వచ్చే విధంగా డీఈతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్‌ను గ్రామస్థులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుర్పతాబాయి, సర్పంచ్ లింబదాస్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉత్తమ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, అంబాజి, కోవలక్ష్మి, యువ సైన్యం సభ్యులు కొట్రంగే శ్రీనివాస్, పెందోర్ శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు రాజయ్య, రామచందర్, రాంకిషన్, ప్రజలు ఉన్నారు.

# వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు ముంజం ఆనంద్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సెర్ఫ్ కార్యాలయం ఎదుట నాలుగో రోజు సమ్మెలో భాగంగా వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని పలు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుండి గ్రామ స్థాయి 18000 మంది వీఓఏలు పనిచేస్తున్నారని వారు మహిలా సంఘాలను ఏర్పాటు చేయడం, ప్రభుత్వం ఇచ్చిన అప్పులను తిరిగి చెల్లించేలా ప్రోత్సహించడం, లావాదేవీల పుస్తకాలను నిర్వహించటం, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తదిరత పనులు నిరంతరం చేస్తుంటారని గుర్తు చేశారు. ఇంత చేసినా వీరికి ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనం రూ. 3,900 రూపాయలు మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిశెట్టి శ్రీనివాస్, ఐకేపి వీఓఏల జిల్లా కార్యదర్శి జాడే ధన్‌రాజ్, ముత్తినేని అంకయ్య, చిట్యాల సురేష్, చనుకపూరి మోహన్ రత్రం శ్రీనివాస్, వనిత, పొన్నగీత, సధ్య,లలిత,రజిత, కళ్యాణి,అంజలి, తదితరులు పాల్గొన్నారు.

# స్పర్ష సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల నారాపూర్‌లో సిర్పూర్ పేపర్ మిల్స్ (స్పర్ష సోషల్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో సర్పంచ్ సిడం జంగు సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎస్పీయం వైద్యులు డాక్టర్ రవికిరణ్ చైతన్య, సిబ్బంది, ఏఎన్ఎంలు



వెంకటలక్ష్మి, మంజుల, ఆశా వర్కర్‌లు , అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. యూనిట్ హెడ్ ఏకె మిశ్రా, జీఎం (ఐఆర్‌అండ్‌హెచ్‌ఆర్) ఎంఎస్ గిరి,హెచ్‌ఆర్ నాగరాజు వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందారపు రాజేశ్వర్,ఎస్పీయం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) ధనలక్ష్మి జువెలర్స్‌లో చోరీ

సిర్పూర్ (టి),ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) మండలంలోని ధనలక్ష్మి జువెల్లర్స్ షాపులో ఒక్క షెటర్ తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని దుండగులు దొంగతనం చేశారు. చోరీ చేయబడిన 31 తులాల బంగారం, 12 కిలోల వెంటి, 2 లక్షల రూపాయల దొంగతనమైనట్లు మొత్తం



దొంగిలించబడిన మొత్తం విలువ 14 లక్షలుగా అంచన. విషయం తెలిసన వెంటనే డీఎస్పి కరుణాకర్, సీఐ సాదిక్‌పాషా, ఎస్ఐ దీకొండ రమేష్ సంఘటనా స్థలానికి చేరుకొని ఫింగర్ ప్రింట్‌తో డాగ్‌స్క్వాడ్‌తో నాలుగు కోణాల్లో పరిశీలించారు. షాపు యజమాని సాయిరాం ఇచ్చి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే ఆనవాళ్లను గుర్తించి పోలీసులకు తెలిపారు.

# కాగజ్‌నగర్ ఫారెస్టు డివిజన్‌లో పర్యటించిన పీసీసీఎఫ్

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో గురువారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ ఫారెస్టు, కంపా విభాగం సీసీఓ లోకేష్ జైస్వాల్ పర్యటించారు. కాగజ్‌నగర్ డివిజన్ కార్యాలయానికి 26 లక్షల రూపాయలతో నిర్మించిన ఎఫ్‌ఆర్‌ఓ నూతన నివాస భవనాన్ని ప్రారంభించారు. అక్కడే ఫారెస్టు అభివృద్ధి, పులులు, అటవీ జంతువుల ఆవాసాలు తదితరకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను తిలకరించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో సేవలు అందిస్తున్న అధికారులు,సిబ్బందికి పలు అంశాలపై దిశా నిర్ధేశం చేశారు. అడవుల సంరక్షణకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. వేసవిలో జంతువుల దాహార్తి తీర్చేందుకు, జంతువుల రక్షణ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అంకుసాపూర్ అటవీ ప్రాంతాన్ని



సందర్శించారు. ఆయన వెంట సీసీఎఫ్ సిపి వినోద్‌కుమార్, డీఎఫ్‌ఓ నీరజ్ కుమార్, టిబ్ రేవాల్ ఎఫ్‌డీఓ విజయ్‌కుమార్, కాగజ్‌నగర్ ఎఫ్‌ఆర్‌ఓ ఎస్.వేణుగోపాల్, సెక్షన్ ఆఫీసర్ పోశెట్టితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# జడ్పీ వైస్ చైర్మన్ పర్యవేక్షణలో బీఆర్ఎస్ సమ్మేళన ఏర్పాట్లు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయ ప్రాంతంలో ఈనెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు కుమ్రం భీం ఆసిఫాబాద్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పర్యవేక్షణలో సమ్మేళన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. గురువారం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఏర్పాట్లను పర్యవేక్షించి ట్రాక్టర్లతో స్థలాన్ని చదును చేయించారు. ఈ సమ్మేళనానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఈస్‌గాం సర్పంచన మల్లేష్, చింతగూడ మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్,తదితరులు ఉన్నారు.

# ఇంద్రవెల్లి అమర వీరులకు నివాళులు

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :




ఇంద్రవెల్లి అమరవీరులకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు నివాళులర్పించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాటా్లడారు. ముందుగా అమర వీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళురల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి,భుక్తి,విముక్తి అనే నినాదంతో అటవీ భూములపై హక్కులు కల్పించాలంటూ పోరాటం చేసిన ఆదివాసి అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులు కుమ్ర ఈశ్వరిబాయి, ఆదివాసి నాయకులు మార్సుకోల తిరుపతి,నాయకులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

కెరమెరి,ప్రభాతవార్త :

మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన గెడెం రాము (36) అనుమానాస్పదంగా మృతిచెందినట్లు ఎస్ఃవెంకటేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రాము ఈనెల 16న చౌపాన్‌గూడ గ్రామంలో పెళ్లికి వెళ్లి వస్తానని ఇంట్లో నుండి వెళ్లిపోయాడు తిరిగి సాయంత్రంమైనా ఇంటికి రాకపోవడంతో భార్య సోంబాయి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. మృతుడు అప్పుడప్పుడు ఇంట్లో చెప్పకుండా మూడు నాలుగు రోజులు ఇంటికి రాకపోవడంతో ఎక్కడో ఉండి ఉంటాడని వెతకలేదు. బుధవారం సుర్జాపూర్ గ్రామం వద్ద కురిసింగ మారు అనే వ్యక్తి చేనులో మృతదేహం పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు అక్కడ చేరుకొని గేదం రాముగా గుర్తించారు. భార్య సోంబాయి తన భర్త మృతిపై అనుమానంగా ఉందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# క్రీయాశీల ప్రతినిధుల సమావేశ ఆహ్వాన ప్రతులు సిద్ధం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయ ప్రాంతంలో ఈనెల 25వ తేదీన సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు సిర్పూర్ ఎమ్మెల్యేకోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహించన్ను క్రియాశీల ప్రతినిధుల సమావేశ ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో బీఆర్ఎస్ నాయకులు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో క్రియాశీల ప్రతినిధుల సమావేశం విజయవంతం కోసం ముమ్మర ప్రచారం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జైచందర్, బంక శివ, మదన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వివీ ప్రసాద్,బీఆర్ఎస్ నాయకులు వనమాల రాము, తెలంగాణ జావీద్, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి

**-బీజేపీ ఆధ్వర్యంలో సర్పంచుల ధర్నా**

**- ఉరితాళ్లతో నిరసన**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ అధ్యక్షతన జిల్లాట్రెజరీ కార్యాలయం ముందు సర్పంచ్లు నిధులు విడుదల చేయాలని ఉరి తాళ్లతో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధ:గా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీ పరిస్థితి గోరాతి ఘోరంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తే ఆ నిధులను సర్పంచులకు తెలవకుండా దొడ్డిదారిన దారి మళ్లించుకున్నారన్నారు. ఈరోజు గ్రామ పంచాయతీలు శానిటైజేషన్ కార్మికులకు పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. నీటి పన్ను రూపంలో ఇంటి పన్ను రూపంలో ఆస్తి పన్ను వస్తువులను ట్రెజరీ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీసేసుకుంటుంది కానీ పంచాయతీలకు కనీస అవసరాలకు కావాల్సి న నిధులను కూడా ఇవ్వట్లేదన్నారు. సర్పంచుల సొంత డబ్బులతో పనులు చేయించి కార్మికులకు జీతభత్యాలు ఇచ్చి పంచాయతీని నడిపస్తున్నారన్నారు. ఈవిషయమై స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న తమ అధినాయకులతో మాట్లాడి నిధులు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచులు మయూర్ చంద్రబోయర్, విజయ్ అస్తక్ ఉజ్వల రతన్ రాకేష్, జిల్లా బీజేపీ నాయకులు లోక ప్రవీన్‌రెడ్డి, రఘుపతి, దినేష్ మటోలియా, చిల్కూరి జ్యోతిరెడ్డి, సుభాష్, సతీష్ పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు**

**గడుగు మహేందర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

భూమి కోసం భుక్తి కోసం, అటవీ సంపద మీద హక్కుల కోసం పోరాడిన గిరిజన రైతు కూలీలపై దౌర్జన్యంగా 1981 ఏప్రిల్ 20న జరిగిన కాల్పులలో వందలాది మంది ఆదివాసీలు మరణించారు. దొరలకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీలపై కాల్పులు జరిపి అమాయకమైన ప్రజలను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వారి ఆశయ సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ పూలతో ఘన నివాళులర్పించారు. రానున్న రోజుల్లో ఆదివాసీలకు భూమిపై అటవీ సంపదపై అన్ని హక్కులు వచ్చేంత వరకు బహుజన సమాజ్ పార్టీ ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ కానాపురం అసెంబ్లీ



ఇన్‌చార్జి బన్సీరాల్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, భూత అసెంబ్లీ ఉపాధ్యక్షులు సృజన్, పార్టీ నాయకులు శివాజీ, సునీల్, సుకేశ్, రజిత్ పాల్గొన్నారు.

# కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**-పక్కా ఇండ్ల నిర్మాణం లేకనే వరుస ప్రమాదాలు**

**- ఆర్థిక సాయం అందించిన రమేశ్ రాథోడ్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని ఏమైయికుంట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నల్లగంటి రవి, నల్లగంటి శ్రీనివాస్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిప్పు అంటుకుంది. దీనిని గమనించిన కుటుంబీకులు, స్థానికులు మంటలను ఆర్పేశారు. దీంతో ఇంట్లోని సామాగ్రి కాలి బూడిదైంది. ఉదయం ఉపాధి హామీ పనులకు



వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దుర్ఘటన జరగడంతో ప్రాణహానీ జరగలేదు. ఒక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబమైన పరిస్థితి అగమ్యఘోచరంగా మారింది. ఈ ప్రమాదంలో టీవీ, ఫ్రీజ్, విలువైన వస్తువులు, వంట సామాగ్రి బట్టలు సుమారు రూ. 2లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎంపీ బీజేపీ నేత రమేశ్ రాథోడ్, బీజేపీ నాయకులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పక్కా ఇండ్ల నిర్మాణం లేకనే వరుస ప్రమాదాలు జరుగుతున్న ప్రజాప్రతినిధులు స్పందించక పోవ డంపై మండిపడ్డారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించి, ఆర్థిక సాయం అందించారు. వారితో స్థానిక ఎంపీటీసీ పద్వాల్ విజయ్‌సింగ్, సర్పంచ్ జాదవ్ లకన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మరప రాజు, మండల పార్టీ అధ్యక్షులు ఆరెల్లి రాజలింగం, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ దీపక్‌సింగ్ షేకవత్, మాజీ పీఏసీఎస్ చైర్మణ్ దిలీప్‌మోరే, మస్కేరాజు వర్ధన్, జాదవ్ కుబేర్ సింగ్, కేంద్రే ప్రహ్లాద్ పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చిన ఏకైనా సీఎం ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు అని టీడీపీ జిల్లా నాయకులు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టిన రోజు ఘనంగా పార్టీ నాయకులు నిర్వహించుకున్నారు. ముందుగా కట్ చేసి ఒకరికొకరు తిన పెట్టుకుని సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ రాష్ట్ర నాయకులు అల్లూరి రాజారెడ్డి మాట్లాడారు. చంద్రబాబు చేసిన గొప్ప పనుల ఈ రోజు తెలంగాణ రాష్ట్రం కూడా ఇంత అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన మరోసారి కావాలని ఆయన ఎప్పుడు నిండు నూరేళ్లు కలకాలం సంతోషంగా జీవించి తెలుగు ప్రజలకు మరింత సేవరించాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ రఫీక్, పట్టణ పార్టీ అధ్యక్షులు సోమ గంగారెడ్డి, తెలుగు యువత




అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న, పార్టీ నాయకులు పరిహార ప్రభాకర్, షేక్ అహ్మద్, పెంటన్న పాల్గొన్నారు.

## వానాకాలం సీజన్‌కి రైతులను సన్నద్ధం చేయాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:

వానాకాలం సీజన్‌కి రైతులను సన్నద్ధం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి డి పుల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బోథ్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండల వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వేసవి దుక్కులు చేసుకోవాలని సూచించారు. రైతులకు నకిలీ విత్తనాలు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో బోథ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి. శ్రీధర్ స్వామి, నేరడిగొండ మండల వ్యవసాయాధికారి భాస్కర్, బోథ్ వ్యవసాయాధికారి విశ్వమిత్ర, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని గంగాపూర్ గ్రామ పంచాయతీ భవనంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సహకరించాలని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెస్టులతో పాటు కళ్లద్దాలు ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అర్క రాణి, సీతారాం, ఎంపీటీసీ గంగాపూర్, దుర్వ లక్ష్మీబాయి, సర్పంచ్, డాక్టర్లు, జీపీ సెక్రటరీ, పటేల్‌రావు, జీఎన్ఎంలు లక్ష్మీ, రాధ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాలపై అవగాహన

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని మామిడిగూడ గ్రామంలో గురువారం ఆదివాసీ చట్టాలపై న్యాయవాది పంద్రం శంకర్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, ఆదివాసీ చట్టాలు, పీసా, 1/70 అటవీ హక్కులు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ మెస్రం కాశీరాం, దేవరి ఆత్రం నాగోరావు, తుడుందెబ్బ బోథ్ మండల కార్యదర్శి దుర్వ విశ్వేశ్వర్‌రావ్; జుగ్నక్ భూమన్న, మెస్రం లాలురామ్, మెస్రం ఇస్తారి, ఆత్రం శంకర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని ధన్నూర్(బి) గ్రామానికి చెందిన కారం లస్మయ్య మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బలరాంతో పాటు కుడాల స్వామి, అశోక్, ఆశన్న, మాజీ సర్పంచ్ ఆడెల్లు, ధర్మన్న, కొమ్ము గోవర్ధన్, కొమ్ము శ్యామ్ పాల్గొన్నారు.

## వానాకాలం సీజన్‌కి రైతులను సన్నద్ధం చేయాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:



వానాకాలం సీజన్‌కి రైతులను సన్నద్ధం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి డి పుల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బోథ్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండల వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వేసవి దుక్కులు చేసుకోవాలని సూచించారు. రైతులకు నకిలీ విత్తనాలు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో బోథ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి. శ్రీధర్ స్వామి, నేరడిగొండ మండల వ్యవసాయాధికారి భాస్కర్, బోథ్ వ్యవసాయాధికారి విశ్వమిత్ర, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ విద్యార్థినికి ఇంటెన్షిప్ ఫెల్లోషిప్

**ముధోల్, ప్రభాతవార్త :**



ఆర్జీయూకేటీ బాసరలో మెటల్జీ అండ్ మెటీరియల్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని షేక్ షమీమున్‌కు టీఆర్ అనంతరామయ్య ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ సంస్థ ద్వారా ఇంటెన్షిప్ ఫెల్లోషిప్ వచ్చింది. ఈ సందర్భంగా గురువారం యూనివర్శిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. స్వల్పకాల వ్యవధిలో ఇంటెన్షిప్ ఫెల్లోషిప్‌లో నెలకు రూ.24 వేల రూపాయలను అందుకున్నారు. ఆర్జీయూకేటీ విద్యార్థులకు ఇలాంటి అవార్డులు రావడం మిగతా విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

# రబీంద్ర విద్యార్థులకు సైబర్‌క్రైమ్‌పై అవగాహన

**ముధోల్, ప్రభాతవార్త :**

ముధోల్ మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో ముధోల్ నూతన ఎస్సై సాయికిరణ్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మభ్యపెట్టి, అకౌంట్లో ఉన్న డబ్బులు తీసుకుంటున్నారని విద్యార్థులు, ప్రజలు దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్‌కు వచ్చిన ఓటిపిని షేర్ చేసుకోవద్దని, అవసరమైన యాప్‌లు డౌన్లోడ్ చేయవద్దని సూచించారు. ఎవరైనా ఫోన్‌చేసి బ్యాంక్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన, అకౌంట్‌లో డబ్బులు పోయినా 1930 నంబర్‌కు లేదా 100కు ఫోన్‌చేసి ఫిర్యాదు ఇవ్వాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్




పోతన్న యాదవ్, చైర్మెన్ భీంరావు దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**మందమర్రి, ప్రభాతవార్త**

అద్భుత ఆర్థిక సింగరేణిసైపై అసత్య ప్రచారం తగదు సుస్థిర ఆర్థిక ప్రగతితో ముందుకు దూసుకెళ్తున్న సింగరేణి డిపాజిట్లు రూ.11,665 కోట్లు వడ్డీల రూపంలో ప్రతి ఏటా 750 కోట్ల రాబడి రూ.32 వేల కోట్ల టర్నోవర్ రూ.2వేల కోట్లకు పైగా నికర లాభాలు 27వేల కోట్ల రాబడులు ఉన్న సింగరేణిని అప్పుల పాలయింది అనడం హాస్యాస్పదం నిరాధార ఆరోపణలపై సింగరేణి యాజమాన్యం తీవ్ర అభ్యంతరం బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్‌విద్యుత్, సోలార్ విద్యుత్ రంగాలలో కూడా రాణిస్తూ 32వేల కోట్ల టర్నోవర్, 11,665కోట్ల డిపాజిట్లు, ఏటా 750కోట్లకు పైగా వడ్డీ రాబడులు గలిగి పూర్తి ఆర్థిక పరిపుష్టితో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ని అప్పుల పాలయిందని అంటూ కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని సింగరేణి యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బుధవారం నాడు ఒక వివరణాత్మక ప్రకటనను విడుదల చేసింది. బొగ్గు ఉత్పత్తిలోనూ, సంక్షేమంలోనూ అత్యుత్తమ ప్రభుత్వ సంస్థల్లో ఒకటిగా వెలుగొందుతున్న సింగరేణి పేరు ప్రతిష్టలను కించపరుస్తూ కొందరు అవాస్తవ, నిరాధార నిందారోపణలు చేయడంపై యాజమాన్యం తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేస్తూ వాస్తవాలను వెల్లడించింది. రూ.32వేల కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్న సింగరేణి సంస్థ పటిష్టమైన ఆర్థిక పునాదులను ఏర్పరచుకొని ఇతర రాష్ట్రాల్లోకి కూడా విస్తరిస్తూ ఒడిస్సా రాష్ట్రంలో మరో రెండు నెలల్లో తొలిసారిగా బొగ్గు గనిని ప్రారంభించబోతుంది. కంపెనీ వద్ద వివిధ బ్యాంకుల్లో ఎల్.ఐ.సిలో గల డిపజిట్లు, బాండ్ల ద్వారా కలిగి ఉన్న సొమ్ము రూ.11,665కోట్లు తద్వారా కంపెనీ ఏడాదికి సుమారు 750కోట్ల రూపాయల వడ్డీని కూడా పొందుతుంది. వీటితో పాటు వినియోగదారుల నుంచి రావాల్సి ఉన్న బకాయిలు రూ.15,500వేల కోట్లు పైగా ఉన్నాయి. ఈ విధంగా మొత్తం మీద రూ.27వేల కోట్ల ఆర్థిక పరిపుష్టిత కలిగి ఉన్న సింగరేణి కంపెనీ అప్పుల పాలైందని, రూ12వేల కోట్లకు పైగా అప్పులు ఉన్నాయని దుష్ప్రచారం చేయడం అత్యంత బాధాకరం దేశంలో ఏ ఇతర ప్రభుత్వ సంస్థ కూడా చేపట్టని విధంగా సింగరేణి సంస్థ సుస్థిర ఆర్థిక పునాదుల కోసం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. సోలార్ విద్యుత్ కేంద్రాల కోసం చేసిన 472 కోట్ల రూపాయల అప్పును ఇప్పటికే తీర్చివేయగా, థర్మల్ విద్యుత్ కేంద్రం కోసం చేసిన 5.300కోట్ల అప్పులో ఇంకా కేవలం 2800 కోట్లు మాత్రమే చెల్లించవలసి ఉంది. అంటే సింగరేణికి ఉన్న అప్పు కేవలం రూ.2800కోట్లు మాత్రమే కాగా 12వేల కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయని, కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉందని చెప్పడం హాస్యాస్పదం, అత్యంత బాధాకరంగా యాజమాన్య పేర్కొంది. కోట్లాది రూపాయల లాభాలు, రాబడులు గల సింగరేణి సంస్థకు కార్మికుల జీతాల చెల్లింపుకు అప్పులు చేయాల్సిన గత్యంతరం ఏమాత్రం లేదు, ప్రతినెల మూడవ తేదీన ఖచ్చితంగా జీతాలు చెల్లింపుతో పాటు, ప్రతి ఏటా పెంచి చెల్లిస్తున్న లాభాలు బోనసన, పిఎల్ఆర్ బోనస్‌లు క్రమం తప్పకుండా కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్పత్తి టర్నోవర్ లాభాల్లో దేశంలోనే నెంబర్ వన్ కంపెనీగా నిలుస్తూ సంక్షేమంలో కూడా అగ్రగామిగా ఉంటుంది. తెలంగాణ రాకపూర్వం సగటున ఒక కార్మికుని పై లక్ష 15వేల రూపాయల సంక్షేమ ఖర్చు వెచించంగా ఇప్పుడు ఇది 3లక్షల 15వేలకు చేరింది. సింగరేణి సంస్థ ఆర్థికంగా పటిష్టంగా ఉన్నందువల్లనే ఇవి సాధ్యమవుతున్నాయని గమనించాల్సి ఉంది. ప్రతి ఏడాది సింగరేణి సంస్థ సమర్పించే స్పష్టమైన, లోప రహితమైన ఆర్థిక లావాదేవీల నివేదికలను పరిశీలించిన కాగ్(కేంద్ర కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) వారు గత కొన్నేళ్లుగా తమ మెచ్చుకోలును తెలియజేస్తూ "నిల్" కామెంట్స్ పేర్కొంటున్నారు. ఇది కూడా సింగరేణి సంస్థ నిజాయితీతో అమలు చేస్తున్న ఆర్థిక విధానాలకు గుర్తింపుగా పేర్కొనవచ్చు. తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలోనూ కీలక భూమిక పోషిస్తున్న సింగరేణి సంస్థ కృషిని ప్రశంసించాల్సిన వారు అందుకు భిన్నంగా సంస్థ కార్మికుల మనోధైర్యాన్ని, మార్కెట్లో కంపెనీ కున్న విలువను మంచి పేరును దెబ్బతీసే విధంగా మాట్లాడడం ఏ మాత్రం సరికాదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భాం తర్వాత సింగరేణి సంస్థ సాధించిన ప్రగతి ఏమిటో ఈ క్రింది గణాంకాలను పరిశీలించి చూస్తే అర్థమవుతుంది. గత ఎనిమిది సంవత్సరాల్లో ఆర్థిక అంశాల్లో సింగరేణి సాధించిన అద్భుత ప్రగతి తెలంగ్గాన రాష్ట్రం సాధించక పూర్వం 2013-14 సంవత్సరంతో పోలిస్తే గత ఏడాది 2022-23 నాటి గణాంక వివరాలను పరిశీలించినప్పుడు సింగరేణి సంస్థ సాధించిన ఆర్థిక ప్రగతి వ్యక్తం అవుతుంది.

-బాండ్లు, డిపాజిట్ల రూపంలో కంపెనీకి గల పెట్టుబడులు రూ. 11,665 కోట్లు

-సింగరేణి పెట్టుబడులకు వస్తున్న వడ్డీ ఏడాదికి రూ.750 కోట్లు

-273 శాతం వృద్ధితో 32,830 కోట్ల టర్నోవర్

-లాభాలు 459 కోట్ల రూపాలయ నుండి 500శాతం వృద్ధితో రూ.2300 కోట్లకు చేరిక

-కార్మికుల సగటు వేతనం 234 శాతం వృద్ధితో లక్ష 40వేల రూపాయలు

-30శాతానికి పెంచి లాభాలు బోనసన చెల్లింపు

-సోలార్ ప్లాంట్లతో ఏటా రూ.150కోట్ల ఆదా

-సింగరేణి థర్మల్ ప్లాంట్‌తో ఏటా రూ.500 కోట్ల లాభాలు

కనుక ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవడం కనీస బాధ్యతగా గుర్తు చేస్తూ సమాచారం పొందవలసిన వారు కంపెనీ సెక్రటరీని గాని కంపెనీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ గాని సంప్రదించవచ్చని యాజమాన్యం తెలిపింది.

# రమేష్ బాబు సేవలు వెలకట్టలేనివి

**నస్పూర్, ప్రభాతవార్త**

ఈ నెల 30న పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్(సివిల్) రమేష్ బాబు సింగరేణి సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి అన్నారు. గురువారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో రమేష్ బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం త్యాగరాజు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఇందారం ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, ఏజెం ఫైనాన్స్ మురళీధర్, శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ వి పురుషోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాక్ శిక్షణ కేంద్రం ముగింపు

**భైంసారూరల్, ప్రభాతవార్త :**



భైంసా మండలం దేగాం గ్రామంలో మార్చి 31వ తేది నుంచి మొదలై ఏప్రిల్ 20వ తేది వరకు మొత్తం 20 రోజుల పాటు న్యాక్ శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కేంద్రంలో మొత్తం 32 మందితో కొనసాగింది. శిక్షణ తీసుకుంటున్న వారికి మధ్యాహ్న భోజనంతోపాటు వివిధ సామాగ్రి కూడా అందజేశారు. లేబర్‌కార్డు కలిగిన వారికి శిక్షణ కేంద్రంలో అవకాశం కల్పించారు. శిక్షణ తీసుకుంటున్న వారికి రోజువారీ 300 రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందజేశారు. అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు వాగ్మారే లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**ముధోల్, ప్రభాతవార్త :**



తానూర్ మండలం ఉమ్రి(కె) గ్రామపంచాయతీకి రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు రావడం సంతోషకరమైన విషయమని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామ సర్పంచ్ రత్నమాల మారుతి పటేల్‌ను శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతీ ఒక్కరూ గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గోవింద్ పటేల్, కుంటాల మండల కన్వీనర్ దత్తు, మల్లన్న యాదవ్, ఖలీల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే దిశగా"సమ్మర్ స్పార్కిల్స్ 2023"

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నస్పూర్, ప్రభాతవార్త**



విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను పెంపొందించే దిశగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ-హైదరాబాద్ ఆధ్వర్యంలో సమ్మర్ స్పార్కిల్స్ 2023 శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రీజినల్ కో-ఆర్డినేటర్ కొప్పుల స్వరూపరాణి, జిల్లా కో-ఆర్డినేటర్ రామాల బాలభాస్కర్‌లతో కలిసి శిబిరాలకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్పార్కిల్స్ 2023 శిబిరాలను జిల్లాలోని లక్సెట్టిపేట జూనియర్ కళాశాలలో విద్యార్థినులు, జైపూర్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కొరకు ఎంపిక చేయడం జరిగిందని, ప్రతి శిబిరంలో 200 మంది చొప్పున విద్యార్థిని, విద్యార్థులకు వివిధ నైపుణ్యాలను నేర్చుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. శిబిరాలు ఈ నెల 22 నుంచి మే 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, 15 రోజు పాటు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాల విద్యార్థినులకు లక్సెట్టిపేటలో, విద్యార్థులకు జైపూర్‌లో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, లక్సెట్టిపేట శిబిరంలో ఫోక్ ఆర్ట్స్, థియేటర్ ఆర్ట్స్, పబ్లిక్ స్పీకింగ్, లీడర్‌షిప్-జెండర్ సెన్సిటైజేషన్ అంశాలలో జైపూర్ శిబిరంలో ఎక్స్ట్రార్డినరీ బూటన క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనసున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట శిబిరం కోఆర్డినేటర్ ఎం.లలితకుమారి, మంచిర్యాల, మందమర్రి ప్రిన్సిపల్స్ కె.మోహన్, బి.ప్రేమారాణి, డి.సి.ఓ.కార్యాలయ పర్యవేక్షకులు యలమంచిలి శ్రీనివాస్ రావు, లక్సెట్టిపేట కళాశాల వైస్ ప్రిన్సిపల్ కోటి చంతల మహేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులను తుంగలో తొక్కుతున్న తెలంగాణ ప్రభుత్వం

**- ఆదివాసీ సంఘాల నాయకులు**
**-ఇంద్రవెల్లి అమరులకు ఘన నివాళి**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఇంద్రవెల్లి అమరవీరుల 42వ సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ విద్యార్థి సంఘం, గోండ్వాన కోయ సంఘం , తుడుం దెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి లోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఆదివాసీ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్తూపం వద్ద నివాళులర్పించారు. ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిడాం జంగుదేవ్, ఆదివాసీ సంఘాల రాష్ట్ర నాయకులు సోయం చిన్నన్న, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్‌లు మాట్లాడారు. ఇంద్రవెల్లి పోరాట యోధుల త్యాగం మరవలేనిదని అన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాలరాస్తూ ఒక వైపు ఆదివాసీల భూమి హరితహారం పేరుతో గుంజుకుంటూ మరో వైపు రాజ్యాంగ విరుద్ధంగా 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం అనేది అసంబద్ధమైదని తెలిపారు. ఫిబ్రవరి నెలలో పోడు పట్టాలు ఇస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ జాడలేదని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆదివాసీ వ్యతిరేక చర్యలను ఖండించాలన్నారు. తెలంగాణలోల ఆదివాసీలను నిర్వాసితులు చేసే ప్రాజెక్టులను, ఓపెన్ కాస్ట్ గనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 75 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో 80వ దశకంలో ఆదివాసులపై జరిగిన దాడుల మాదిరిగానే నేడు కూడా దాడులు, అణచివేత కొనసాగు తుందన్నారు. పోడు భూముల పట్టాలకై, ఆదివాసీల హక్కుల అమలు కోసం పోరాడిన నాయకులపై ఉపా చట్టాలు, దేశద్రోహ చట్టాలు, తెలంగా పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ పేరుతో నిర్బంధిస్తున్నారని, నాటి నుంచి నేటి వరకు ఆదివాసులు పోరాడుతూ ఉన్నారని, ఇంద్రవెల్లి అమర వీరుల స్ఫూర్తితో జల్ జంగల్ జమీన్, ఆదివాసీ స్వయం పాలన పోరాటాలను బలోపేతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బకట్ల సుమన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్, అధికార ప్రతినిధి చందా మహేశ్; తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొమురం ప్రభాకర్, ఆదివాసీ విద్యార్థి సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ నాయకులు మంగం దీపక్, పెందూర్ త్రిమూర్తి, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కబ్బాక శ్రావణ్, కుల నిర్మూలన వేదిక రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్, విద్యార్థులు కార్తీక్, సుభాష్, రాము, ఆత్రం బాబురావు, అనిత, వరలక్ష్మి, ప్రియాంక పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన బీజేపీ

**-ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



విభజించే పాలన బీజేపీదని.. కాల్చుకాపోయే పాలన బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిదాని.. ప్రజలను కుల, మతాల పేరుతో విభజించిన బీజేపీ, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందించి వారి ఏళ్ల నాటి కలలను సాకారం చేయాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ద్వారా జాతీయ రాజకీయా ల్లోకి



ప్రవే శించారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలా బాద్ గ్రామీణ మండలం చాందా(టి) గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామానికి వచ్చిన అతిథులకు స్థానికులు డప్పు చప్పుళ్ల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమ్మేళనంలో భాగంగా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గంద్రత్ రమేశ్, రైతుబంధు సమితి అధ్యక్షులు రోకండ్ల రమేశ్, సర్పంచ్ దారట్ల భాస్కర్; నాయకులు మెట్టు ప్రహ్లాద్, జిట్ట రమేశ్, రాజు పాల్గొన్నారు.

# నూతన సమీకృత కలెక్టరేట్, డబెల్‌బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ సముదాయాన్ని, రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి గురువారం రోజు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని, ఐమాస్ లైట్స్, టవర్స్, డివైడర్స్, ట్రాన్స్‌పోర్ట్స్, తదితర వాటిని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. నూతన కలెక్టరేట్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. కలెక్టరేట్ చుట్టూ మొక్కలు నాటాలని, వెహికిల్ పార్కింగ్ తదితర పనులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎల్లపెల్లిలో గల రెండుపడక గదుల ఇళ్లనుపరిశీలించి ఏమైన పెండింగ్ పనులు ఉంటే త్వరగా పూర్తిచేయాలని, కొత్తగా భిగించిన కరెంటుమీటర్లను పరిశీలించారు. అలాగే నిర్మల్ పట్టణంలోని బైల్‌బజార్ సమీపంలో గల హిందూ స్మశానవాటికను సందర్శించి స్మశాన వాటికలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి సంబంధిత కాంట్రాక్టర్‌ను అడిగి వివరలు తెలుసుకున్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టణ నడిబొడ్డున గల ధర్మసాగర్ చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తూ పార్కు ఏర్పాటుచేయాలని, చెరువుచుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, సుందరీకరణ పనులు చేపట్టాలని, చెరువు చుట్టుపక్కల ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచాలనిమున్సిపల్ అధి కారులను ఆదేశించారు. అనంతరం సిద్దా పూర్‌లో గల ఫిల్టర్‌బెడ్‌నఉ సందర్శించి నర్సరీలో ఉన్న మొక్కలు పరిశీలించి ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎంఆర్‌వో సుభాష్, ఆర్‌అండ్‌బి , ఈఈపిఆర్, డిఈ, మున్సిపల్ కమీషనర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సమీకృత కలెక్టరేట్, డబెల్‌బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పూర్తిచేయాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి** నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ సముదాయాన్ని, రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి గురువారం రోజు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని, ఐమాస్ లైట్స్, టవర్స్, డివైడర్స్, ట్రాన్స్‌పోర్ట్స్, తదితర వాటిని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. నూతన కలెక్టరేట్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. కలెక్టరేట్ చుట్టూ మొక్కలు నాటాలని, వెహికిల్ పార్కింగ్ తదితర పనులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎల్లపెల్లిలో గల రెండుపడక గదుల ఇళ్లనుపరిశీలించి ఏమైన పెండింగ్ పనులు ఉంటే త్వరగా పూర్తిచేయాలని, కొత్తగా భిగించిన కరెంటుమీటర్లను పరిశీలించారు. అలాగే నిర్మల్ పట్టణంలోని బైల్‌బజార్ సమీపంలో గల హిందూ స్మశానవాటికను సందర్శించి స్మశాన వాటికలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి సంబంధిత కాంట్రాక్టర్‌ను అడిగి వివరలు తెలుసుకున్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టణ నడిబొడ్డున గల ధర్మసాగర్ చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తూ పార్కు ఏర్పాటుచేయాలని, చెరువుచుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, సుందరీకరణ పనులు చేపట్టాలని, చెరువు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలనిమున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం సిద్దాపూర్‌లో గల ఫిల్టర్‌బెడ్‌నఉ సందర్శించి నర్సరీలో ఉన్న మొక్కలు పరిశీలించి ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎంఆర్‌వో సుభాష్, ఆర్‌అండ్‌బి , ఈఈపిఆర్, డిఈ, మున్సిపల్ కమీషనర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పంటల వివరాలు పక్కాగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**... జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్**

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌ల పక్కాగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలోని 20 సర్వే నెంబర్లలోని ఆయా పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో (క్రాప్ బుకింగ్‌ఎన్‌హ్యాన్స్‌మెంట్ సర్వే) నమోదు చేసి పంటల సాగుపై తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ పంటల వివరాలు పక్కాగా ఉండడంతో పాటు మార్కెటింగ్ సదుపాయం సులభతరంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం పంటల నముద కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు. పంటల వివరాలు పక్కాగా ఉండేందుకు గాను సర్వే నెంబర్ల ఆధారంగా రైతు ఎంత విస్తీర్ణంలో.. ఏఏ పంటలు సాగుచేశాడన్న వివరాలు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేకరిస్తున్నారని రైతులు వారికి సహకరించాలని తెలిపారు. అనంతరం చింతగూడ రైతు వేదికను పర్యవేక్షించి రైతు వేదికలో సంబంధిత వ్యవసాయాధికారులు రైతులకు సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారిణి యువరాణి, చింతగూడ గ్రామ ఉప సర్పంచ్ లెండుగురె ఆనంద్, మహేష్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :



రంజాన్ పండుగను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్‌లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, సిర్పూర్, ఆసిఫా బాద్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను మతసామరస్యంతో శాంతియుతంగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ శాఖ అధికారి షేక్ రబ్బాని, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, ఆసిఫాబాద్ ఎంపీపీ మల్లికార్జున్, ముస్లీం మతపెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**-మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**-ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ**

నస్పూర్, ప్రభాతవార్త





రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనని గెలిపిస్తే నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం నస్పూర్ పట్టణంలోని ఎంఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లీం మహిళలకు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వరనయంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సేవ చేయాడానికి తాను రాజకీయాల్లోకి వచ్చానని, డబ్బు సంపాదన కోసవ కాదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలో తోడు దొంగలని విమర్శించారు. ప్రజలు ఓటు హక్కుతో తమకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, సురిమిళ్ల వేణు, భూపతి శ్రీను, షక్రీన్, కురిమిళ్ల మహేషన, సంధ్యారాణి, రజిత, శ్యామల, యశోద తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో నివేశన స్థలాలతో పాటు ఇండ్లను రివిజన్ చేయాలి

**- గ్రామసభలో తీర్మాణం**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని నాగారం గ్రామంలోని పాత నాగారం గ్రామ కంఠాన్ని రద్దు చేసి ప్రస్తుత ప్రజలు నివసిస్తున్న నివేశస్థలాలను ఇండ్లను వెంటనే రివిజన్ చేయాలని గ్రామ సభలో తీర్మాణం చేస్తు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాగారం గ్రామ సర ్పంచ్ బూడిద మల్లేశ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పలు తీర్మాణాలను చేశారు. రివిజన్ కాకపోవటంతో గ్రామంలోని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామంలో నూతన గృహాలను నిర్మించుకోలేకపోతున్నారని సర్పంచ్ తెలిపారు. నూతన గృహాలకు బా ్యంకుల నుండి రుణాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా స్వంత ఇంటిని అమ్మటం కాని కొనుగోలు చేయటం కాని చేయలేకపోతున్నారని ఆయన అన్నారు. జివో నంబర్ 58,59 ప్రకారం లబ్దిదారులకు జారీచేసిన డిమాండ్ నోటీసులలో చెల్లించవలసిన మొత్తం విలువ మార్కెట్ రేటుకు సమానంగా ఉందని పేద ప్రజలు ఇంతమొత్తాన్ని చెల్లించలేకపోతున్నారని ఆయన అన్నారు. నామమాత్రపు ఫీజుతో ప్రజలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని ఆయన తీర్మాణం ద్వార ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయితీ ఊఎఫ్ఎంఎస్‌లో జనరేట్ చేసిన చెక్కులునేటికి పాస్‌కాలేదని గ్రామపంచాయితీ అవసరాల నిమిత్తం తెచ్చిన వస్తువుల డబ్బులు చెల్లించాలని వ్యాపారులు ఒత్తిడితీసుకవస్తున్నారని ఆయన అన్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే గ్రామపంచాయతీ అత్యవసర సేవలను నిలిపివేయవలసి వస్తుందని ప్రజలకు తెలిపారు. దీనిపైన రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రానికి లేఖరాయనున్నట్లు ఆయన తెలిపారు. 58,59 జివో నంబర్‌కు అర్హులైన లబ్దిదారులు ఈనెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ బాస్కర్‌రెడ్డి, వార్డు సభ ్యలు కార్యదర్శి అనిల్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో శ్రీవాణి కళాశాల విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



శాతవాహన విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ ప్రథమ సెమిస్టర్ ఫలితాలలో శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. బికాం సిఎ విభాగంలో ముత్యాల సాయి నిశాంక్ 8.71తో ప్రథమ స్థానంలో, పల్మూరి నవ్య 8.54తో ద్వితీయ స్థానంలో, బిఎస్సీ బిజెడ్సి విభాగంలో అర్కుటి సంధ్య 8.45తో ప్రథమ స్థానం, మేకల వైష్ణవి 8.29తో ద్వితీయ స్థానం, బిఎస్సీ ఎంపిఎస్‌సిలో గుండారం మౌనిక 8.4తో ప్రథమ స్థానం, సామ తబస్సుమ్ 7.84తో ద్వితీయ స్థానం సాధించారు. డిగ్రీ ప్రథమ సెమిస్టర్‌లో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీవాణి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక డిక్షనరీలు ప్రదానం చేసి అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అడిచర్ల శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలో ఇద్దరు డిపెండెంట్లకు యాజమాన్యం ద్వారా జారీ అయిన కారుణ్య ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను గురువారం జిఎం ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహర్ అందజేశారు. వారికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్‌ను అందించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి వంశీధర్ తదితరులున్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం విద్యార్థులకు కామర్స్ సెమినార్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం 11 గంటలకు బీకాం విద్యార్థులకు కామర్స్ సెమినార్ నిర్వహించారు. కళాశాల కామర్స్ లెక్చరర్ డాక్టర్ కాంపెల్లి శంకర్ విద్యార్థులకు ఈ సెమినార్ ఏర్పాటు చేశారు. రెగ్యులేషన్స్ ఆఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్‌లో భాగంగా భారతదేశంలో భీమా లెజిస్టేషన్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బి. అస్మిత, ఈగం సాయి ప్రతిభను కనబరిచారు. సంబంధిత అంశానికి సంబంధించిన విద్యార్థులు పలు మెలకువలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మేకల గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్‌కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత, కామర్స్ విభాగ అధిపతి మేడ తిరుపతి, లెక్చరర్లు డాక్టర్ కాంపల్లి శంకర్, పైడాకుల రవి, సరిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడకు చెందిన మురళి అనే వ్యక్తి విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తూ మరణించగా వారి కుటుంబానికి సెస్ సహకార సంస్థ ద్వారా రూ.5 లక్షల చెక్కును రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రమేష్‌బాబు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ పర్యటన

**పలు కుటుంబాల పరమర్శ**

జన్నారం, ప్రభాతవార్త



మండలంలో ఎమ్మెల్యే రేఖశ్యామ్ నాయక్ పర్యటించారు. గురువారం రోజున జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో వినయ్ సాగర్ కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖశ్యామ్ నాయక్ హాజరై చిన్నారిని దివించారు. అనంతరం అదే గ్రామంలో బీఆరఎస్ పార్టీ నాయకుడు తిరుపతి కుమారుడు అభిలాష్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అపంతరం కొమ్ముగూడెం తండాకు చెందిన అజ్మీరా శ్రీనివాస్ స్వర్గస్థులు అయిన విషయం తెలిసి బాధిత కుటుంబాన్ని పరామిర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రం రాజారాం రెడ్డి, సులువ జనార్ధన్, వైస్ ఎంపీపీ సూతరి వినయ్, జిల్లా అధికార ప్రతినిధి భరత్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు మునవర్ అలీ ఖానన, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొట్ల రాజేష్ యదవ్, మాజీ చైర్మన్ ముత్యం సతీష్, లోత్తొరె ఉపసర్పంచ్ బొడ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొంగని వెంకటేష్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు గురువారం రోజున బెల్లంపల్లిలోని టేకుల బస్తీ టీడీపీ కార్యాలయంలో టీడీపీ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గవ ఇంచార్జ్ అమానుల్లాఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమానుల్లాఖాన్ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని, సింగరేణి సంస్థ బిఐఎఫ్ఆర్‌లోకి పోకుండా కోట్ల రూపాయల నిధులు ఇచ్చి సింగరేణిని కాపాడిన గొప్ప వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీని తెలంగాణ రాష్ట్రంతో పాటు అన్ని జిల్లాలో అభివృద్ధి పరీక్షలు చంద్రబాబు నాయుడు ప్రాథమిక అబద్ధంగా గుర్తిస్తున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని అమానుల్లాఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ నాయకులు నామసాని సత్యనారాయణ, పల్లె వెంకన్న, ఎస్కెబుకూరన, పెంద్యాల శ్రీనివాస్, నాగేశ్వరరావు, అంతగిరి శంకర్, అంబాల మచ్చయ్య, లక్ష్మీ, పద్మ, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులు పరిశీలన

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల, సారంపల్లి, కట్కూర్, మండేపల్లి, తంగళపల్లి, ఒబులాపూర్ గ్రామాలలో ఉపాధిహామీ పనులను సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సుదర్శన్ గురువారం పరిశీలించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆజాద్‌కి అమృత్ మహోత్సవంలో భాగంగా చెరువులను కుంటలను సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సుదర్శన్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఉపాధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జేఈ రాజనర్సు, టీఏలు లక్ష్మణ్, మనోహర్, సుష్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు దేవయ్య, శ్రీనివాస్‌లు తదితరులు ఉన్నారు.